నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం
5 జూన్ 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల









పది అసెంబ్లీ స్థానాలలో టిడిపి విజయకేతనం

రెండు స్థానాలకు పరిమితమైన వైకాపా

మొదటి రౌండ్ నుంచి ఆధిక్యతలో టిడిపి

కౌంటింగ్ కేంద్రాల నుంచి వెళ్లిపోయిన వైకాపా అభ్యర్థులు

ఒంగోలు, బాపట్ల పార్లమెంట్ స్థానాలలో వేల మెజార్టీతో గెలుపొందిన టిడిపి అభ్యర్థులు

బాపట్ల పార్లమెంట్‌లో టిడిపి క్లీన్ స్వీప్

సంబరాల్లో టిడిపి వర్గీయులు

# ఉమ్మడి ప్రకాశంపై పసుపు తుఫాను





ఉమ్మడి ప్రకాశం, బాపట్ల ప్రభంజనం సృష్టించాయి. ఐదేళ్ల నిరీక్షణ కల ఫలించింది. ఉమ్మడి ప్రకాశంలో తెలుగుదేశం పార్టీ చరిత్రను తిరగరాసింది. టిడిపి అభ్యర్థుల దాటికి వైకాపా కకావికలం అయింది. పసుపు తుఫాన్ సృష్టించిన గాలికి ఫ్యాన్ రెక్కలు విరిగిపడ్డాయి. ప్రకాశం జిల్లా రాజకీయాల్లో ఎప్పుడు చూడని విధంగా ఉమ్మడి ప్రకాశంలో ఏ రాజకీయ పార్టీ చరిత్రలో లేని అఖండ విజయాన్ని తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఓటు ద్వారా ప్రభంజనాన్ని సృష్టించి తమ మద్దతుని తెలిపి వీరుల గడ్డ ప్రకాశంపై జెండాను ఎగరవేశారు. టిడిపి సాధించిన అఖండ విజయంతో తెలుగుదేశం క్యాడర్ ఫుల్ జోష్‌లో మునిగిపోయింది.

సూర్యప్రతినిధి, ఒంగోలు

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ లో తెలుగుదేశం పార్టీ సృష్టించిన ప్రభంజనానికి ఒంగోలు బాపట్ల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ తన హవాను కొనసాగించింది. మంగళవారం జరిగిన కౌంటింగ్‌లో ఒంగోలు బాపట్ల పార్లమెంటు అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందారు. మరోవైపు ఉమ్మడి ప్రకాశంతో పాటు, బాపట్ల నియోజకవర్గంలో టిడిపి తన సత్తా చాటడంతో భారీ మెజార్టీలతో టిడిపి అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలు ఉండగా అందులో 10 స్థానాలల్లో టిడిపి పసుపు జెండాను

మిగతా 3లో




## ఏడు దశాబ్దాల చరిత్రను తిరగరాసిన సాంబన్న

### ఏడుగురి ఎమ్మెల్యేల రికార్డును బద్దలు కొట్టిన ఏలూరి

### హ్యాట్రిక్ విజేతగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



పర్చూరు, మేజర్ న్యూస్: పర్చూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా ఏలూరి సాంబశివరావు 24138 ఓట్లతో విజయం సాధించి చరిత్ర సృష్టించారు. నియోజకవర్గం 1955లో ఏర్పడింది. ఇప్పటి వరకు 13 సార్లు ఎన్నికలు జరగ్గా ఏడుగురు ఎమ్మెల్యేలుగా పని చేశారు. గతంలో ఏడుగురు ఎమ్మెల్యేలు గా విజయం సాధించారు అయితే. 2004లో దగ్గుబాటి వెంకటేశ్వరరావు 15 వేలతో అత్యధిక మెజార్టీ సాధించిన ఎమ్మెల్యేగా రికార్డు పొందారు. అయితే ఈసారి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఎమ్మెల్యే ఏలూరి 24138 ఓట్లతో కొత్త రికార్డు సాధించారు. అభివృద్ధి ప్రదాతగా సేవ తత్పరుడిగా, సౌమ్యుడి గా ప్రజాధరణ కలిగిన నేతగా ఎమ్మెల్యే ఏలూరి పేరు ప్రఖ్యాతలు పొందారు. 2014లో జరిగిన ఎన్నికల్లో 10775 ఓట్లతో విజయం సాధించారు. వైసీపీ గాలిలో సైతం 2019లో జరిగిన ఎన్నికల్లో 1647 ఓట్లతో మెజారిటీతో విజయం సాధించారు. తాజాగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు 24138 ఓట్లతో పర్చూరు నియోజకవర్గ చరిత్రలో కొత్త రికార్డుకు ఎక్కారు. ప్రజలంతా ఆప్యాయంగా సాంబన్న అని పిలుచుకునే ఎమ్మెల్యే ఏలూరి హ్యాట్రిక్ విజేతగా నిలిచారు.

## ఒంగోలు గడ్డపై చరిత్ర సృష్టించిన డిజే

### ప్రత్యర్ధి బాలినేనిని చిత్తుగా ఓడించిన కూటమి అభ్యర్థి దామచర్ల

### 34,100 మెజార్టీతో దామచర్ల ఘన విజయం

### ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా, ఓటర్లకు ధన్యవాదాలు

### నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా, క్యాడర్‌కు అండగా ఉంటా

### ఒంగోలు ఎమ్మెల్యేగా గెలుపొందిన దామచర్ల జనార్ధన్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు గడ్డపై కూటమి అభ్యర్థి దామచర్ల చరిత్ర సృష్టించారు. ప్రత్యర్ధి బాలినేని శ్రీనివాసరెడ్డిని చిత్తు చేశారు. ఒంగోలు గడ్డపై ఎన్నడూ కనివినని రీతిలో 34,100 మెజార్టీతో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలినేనిపై ఘన విజయం సాధించారు. కౌంటింగ్ ప్రక్రియ మొదటి నుండే సైకిల్ దూకుడు ప్రదర్శించింది. కౌంటింగ్ జరుగుతున్న తరుణంలోనే సగంలోనే బాలినేని అక్కడ నుంచి వెళ్లిపోయారు. సైకిల్ జోరుతో టిడిపి క్యాడర్ సంబరాల్లో మునిగితేలారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఒంగోలు నియోజకవర్గ ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నా గెలుపు కోసం శ్రమించిన టిడిపి, బిజెపి, జనసేన శ్రేణులకు అభినందనలు తెలిపారు. క్యాడర్‌కు అండగా ఉంటా, వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని నెరవేరుస్తానని, ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఒంగోలు నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పాటుపడతానని దామచర్ల హామీ ఇచ్చారు.




# ఆనందబాబు విజయం పట్ల టీడీపీ శ్రేణులు విజయోత్సవం





భట్టిప్రోలు,మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నక్కా ఆనందబాబు వేమూరు నుండి భారీ మెజారిటీతో గెలు పొందటం తో భట్టిప్రోలు టిడిపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.పార్టీ ఆవిర్భావం తర్వాత గతంలో ఎన్నడూ లేని విధంగా 21,516 ఓట్లు ఈవీఎంల ద్వారా రాగ,వీటికి తోడు పోస్టల్ బ్యాలెట్ 506 ఓట్లతో కలిపి 22 వేల 022 మెజారిటీతో సమీప ప్రత్యర్థి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు పై గెలుపొందారు.వేమూరు నియోజకవర్గ చరిత్రలో ఇంత భారీ మెజారిటీ సాధించటం ఇదేనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.గతంలో అలపాటి రాజేంద్రప్రసాద్18 వేల పైచిలుక మెజార్టీతో గెలుపొందగా ఈ ఎన్నికల్లో ఆనందబాబు వైసిపి అభ్యర్థి పై 22 వేల 022ఓట్ల మెజార్టీ సాధించారు.వేమూరు నియోజకవర్గ ఓట్ల లెక్కింపులో 17 రౌండ్లలో రెండు రౌండ్లు మినహా మిగిలిన ప్రతి రౌండ్ లోను ఆనందబాబు ఆదిక్యతను చాటుకుంటూ వచ్చారు.వేమూరు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆదిక్యత ను కనపరిచే చుండూరు, అమృతలూరు,వేమూరు మండలాల్లో సైతం మెజారిటీ కనపరిచారు.గతంలో చుండూరు మండలం లో ప్రత్యర్థి పార్టీకి ఆధిక్యత ఉండేది.కానీ ఈ ఎన్నికల్లో మాత్రం ప్రత్యర్థి పార్టీ ఏమాత్రం ఆధిక్యత చూపలేకపోయింది. ముందుగా చుండూరు మండలంలో తొలి రౌండులో వైసిపి 103 మెజారిటీ రాగా,రెండు మూడు నాలుగు రౌండ్లలో టిడిపి ఆధిక్యత కనబరిచింది.తిరిగి ఐదో రౌండ్ వచ్చేసరికి వైసిపి 28 ఓట్ల ఆధిక్యత సాధించింది.ఆరు నుండి 17వ రౌండ్ వరకు కూడా టిడిపి తన ఆధిక్యతను మెరుగుపరుచుకుంటూ భారీ మెజారిటీ తో దూసుకుపోయింది.తెలుగుదేశం పార్టీ రెండో రౌండ్లో 332,మూడో రౌండ్లో 564,నాలుగో రౌండ్లో 217, ఆరో రౌండ్లో408,ఏడో రౌండ్లో 2437,ఎనిమిదో రౌండ్లో 2862,తొమ్మిదో రౌండ్లో 5653, పదో రౌండ్లో 7023,11 రౌండ్లో,9483,12 రౌండ్లో,10877,13 రౌండ్లో 13854,14 రౌండ్లో 15 వేల 580, 16 రౌండ్లు 20 వేల 233,17 రౌండ్లు 21,516 ఓట్ల తేడాతోవిజయం సాధించింది.ప్రతి రౌండ్లో కూడా టిడిపి తన ఆధిక్యతను కనపరిచింది.పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి 22 వేల 022 ఓట్లు ఆనందబాబు సాధించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో కూడా తాను అనుకున్న దానికంటే భారీ మెజారిటీలు సాధించారు.టిడిపి అభ్యర్థి,మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తొలి నుంచి 15వేల నుంచి 20వేల మెజారిటీతో గెలుపొందుతానని ధీమా వ్యక్తం చేస్తున్న విధంగానే అదే స్థాయిలో విజయాన్ని ఆనందబాబు అందుకున్నారు.నియోజకవర్గంలో నుంచి భారీ ఆదిక్యతలు ఎన్నడూ కూడా సాధించిన దాఖలాలు తక్కువ.ఈ పర్యాయం మాత్రం తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీతో కూటమి గా ఏర్పడిన నాటి నుంచి భారీ మెజార్టీ వైపు కన్నేసింది.వేమూరు నియోజకవర్గం లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సామాజిక వర్గం ఓట్లు అధికంగా ఉండటం ఒక కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు.దీనికి తోడు ప్రజల్లో వైసిపి ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను కూడా తెలుగుదేశం పార్టీ కి అనుకూలంగా మార్చుకుని ఎన్నికలకు సమాయత్త మయ్యింది.అదే రీతిలో ఎన్నికల భారీ మెజారిటీకి దారితీసిందని అంటున్నారు.వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నక్కా ఆనందబాబు ఘన విజయం సాధించడంతో నియోజకవర్గ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. దీనిలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు తూను గుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాల తో గ్రామంలోని ప్రతి వీధిలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి పార్టీ విజయాన్ని శ్రేణులతో పంచుకున్నారు.మిఠాయిలు పంచి, బాణసంచా కాల్చారు.ఈ సందర్భంగా సాయి బాబా మాట్లాడుతూ టీడీపీ, జనసేన,బీజేపీ కూటమి విజయానికి తోడ్పడిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.భట్టిప్రోలు పంచాయతీ పరిధిలో షుమారు 3000 లు ఆధిక్యత కు తోడ్పడిన గ్రామస్థులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు.ఈ విజయోత్సవం లో పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.ఓట్ల లెక్కింపు ప్రారంభం అయిన దగ్గర నుండి పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన టీవీలలో ఎన్నికల సరళిని వీక్షించి ప్రతీ నిమిషం ఆనందం పొందారు.

## టీడీపీ కూటమి అద్భుత విజయంపై శ్రేణుల విజయోత్సవం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఆఖండమెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా అదేవిధంగా కనిగిరి నియోజ కవర్గ శాసనసభ్యునిగా డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి విజయం సాధించడంతో మంగళవారం మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంసహా మండలంలో పలుగ్రా మాల్లో టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడిశ్రేణులు ఆనం దంగా విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ సం దర్భంగా సిఎస్ పురంలో భారీసంఖ్యలో ఉమ్మడి శ్రేణు లు స్థానిక బస్టాండు కూడలి వద్ద ఆనందోత్సా హాలతో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకుని మిఠా యిలు ఒకరికొకరు తినిపించుకుని ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టనున్న టిడిపి అధినేత నారాచంద్ర బాబునాయు డుకు రాష్ట్రంలో ఎన్నికల సునామీ విజయంలో కీలక పాత్ర పోషించిన జనసేనాని పవన్ కళ్యాణ్, ప్రధాన మం త్రి నరేంద్ర మోడీలకు విజయోత్సవ అభినందన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు తెలిపి ప్రజలకు మిఠాయిలు పంచిపె ట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రేపల్లె నియోజకవర్గం ప్రజలకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు

రేపల్లె, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన రేపల్లె నియోజకవర్గం శాస నస భ్యులు అనగాని సత్యప్రసాద్ రేపల్లె నియోజకవర్గ ప్రజల కు టిడిపి జనసేన బిజెపి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే సత్యప్రసాద్ ప్రజలకు హామీ ఇచ్చారు ఎల్లప్పుడు ప్రజాసేవలో అంకితమై పనిచేస్తానని ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే వాగ్దానం చేశారు మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గెలిచిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపిన తాండ్ర

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం ఎంపీటీసీ(వైసిపి) సభ్యులు తాండ్ర సాంబశి వరావు ఎన్నికల ఫలితాలపై మాట్లాడు తూ, గెలిచిన ఎన్డీఏ అభ్యర్థులకు శుభా కాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా అత్యంత బలంగా ఉన్న బాపట్ల నియోజకవర్గంలో వైసిపి ఓడిపోవటానికి కేవలం వైసిపి అభ్యర్థి కోన రఘుపతి చేసిన అక్రమాలు, అరాచకాలు,అవినీతి యే కారణాలు అని తెలియ జేశారు. కేవలం ధనార్జనే ధ్యేయంగా తన అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరింపజేసే క్రమంలో కోన రఘుపతి వైసిపి ఆశయాలను తుంగలో తొక్కారు అని తెలియ జేశారు. వైసిపి ముసుగులో పదవిని అనుభవిస్తూ తన అవినీతి సామ్రా జ్యాన్ని విస్తరించుకునే క్రమంలో వైసిపి నీ భూ స్థాపితం చేసి కోనా కాంగ్రెస్ నీ మాత్రమే అభివృద్ధి చేసుకోవటం దారుణం అని ఎంపీ టీసీ తాండ్ర అన్నారు. ఇప్పటికైనా వైసిపి అధిష్టానం కళ్లు తెరిచి సరైన సమన్వయ కర్త ను నియమిస్తే వైసిపి కి బాపట్లలో పునర్వై భవం తీసుకురావడంలో ఏమాత్రం వెనుకంజ వేసే ప్రసక్తే లేదు అని తెలియ జేశారు.అధికారాన్ని చేజిక్కిం చుకున్న టిడిపి, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి అయిన నరేంద్ర వర్మ రాజు కి శుభాకాంక్షలు తెలియ



జేశారు. మంచిని మంచిగా ఒప్పుకొని ప్రజలకు అధికార పార్టీ చేసే హానికరమైన కార్యక్రమా లను వ్యతిరేకించి, ప్రతిపక్ష పార్టీ యొక్క విలవను ప్రజలకు తెలియజేసే విధంగా పోరాడదాం అని వైసిపి శ్రేణులకు పిలుపు నిచ్చారు. త్వరలో బాపట్ల వైసిపి అభ్యర్థి కోనా చేసిన అన్యాయాలు, అక్రమాలు, అవి నీతి గురించి ప్రజలకు తెలియజేసి, బాపట్లలో వైవిపి ఓటమికి గల కారణాలు కూడా త్వరలో ప్రజలకు వివరిస్తాను అని ఎంపీటీసీ తాండ్ర పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి విజయోత్సవ శుభాకాంక్షలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం టిడిపి కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసిం హారెడ్డి కనిగిరి శాసనసభ్యునిగా విజయం సాధించడం పట్ల ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డికి విజయోత్సవ శుభాకాంక్షలు తెలుపు తున్నట్లు మండలంలోని కోవిలంపాడు పంచాయతీ ప్రము ఖులు టిడిపి నాయకులు షేక్ బడేనాయబ్ రసూ ల్(చంద్రపూర్, మహారాష్ట్ర) అన్నారు. మంగళవారం ఎన్నికల లెక్కింపులో రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు రాష్ట్రప్రజలు భారీమెజార్టీ స్థానాలలో విజయాన్ని అందించిన ప్రజలకు అదేవిధంగా కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి ఉగ్రనరసింహారెడ్డి గెలుపు కోసం అండగా నిలబడి అహర్నిశలు శ్రమించి విజయాన్ని అందించిన కనిగిరి నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉమ్మడి శ్రేణులకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు బడే నాయబ్ రసూల్ అన్నారు.

## చార్ ధామ్ యాత్రలో సంబరాలు చేసుకుంటున్న గునుపూడి దంపతులు

పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య దర్శి, జిల్లా ఆర్యవైశ్య మాజి అధ్యక్షులు భాస్కర్ తెలు గుదేశం పార్టీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి అత్యధిక మెజారిటీతో ఘనవిజయం సాధించినందుకు అలాగే త్వరలో ప్రమాణ స్వీకారం చేయబోతున్న నారా చంద్ర బాబు నాయుడు కు మంగళవారం హరిద్వార్ లో ప్రత్యేక పూజలు నిర్వహించరు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పొదిలి పట్టణానికి చెందిన గునుపూడి భాస్క ర్ దంపతులు మాజీ ఎంపీటీసీ మాధవి ఇద్దరు కలిసి కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు చేసి ఎన్డీఏ కూటమి విజయం సాధించినందుకు శుభాకాం క్షలు తెలియజేసిన గునుపూడి భాస్కర్ దంపతులు త్వరలో ఎన్డీఏ కూటమి ఏర్పాటు చేసే ప్రమాణ స్వీకారంలో తన తప్ప కుండా పాల్గొంటానని ఈరోజు సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ అత్య ధిక మెజారిటీతో గెలుపొందినందుకు చాలా ఆనం





దంగా ఉందని త్వరలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోయే చంద్రబాబు నాయుడు గారిని కలుస్తానని తెలిపారు ఈ చార్ధామ్ యాత్రలో సుమారు 50 మంది పాల్గొన్నట్లు గునుపూడి దంపతులు తెలి పారు. చార్ధం యాత్ర పూర్తి చేసుకుని విజయ వం తంగా వస్తామని వచ్చిన తర్వాత తెలు గుదేశం పార్టీ ఆ ధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు సంబరాలు చే స్తామని తెలియజేశారు గునువుడి భాస్కర్ దంపతులు.

# బాపట్ల జిల్లా మొత్తం ఎన్‌డిఏ కూటమి కైవసం



బాపట్ల మేజర్ న్యూస్: 2024 సాధారణ ఎన్నికల ఫలితాలు నిన్న బాపట్ల జిల్లా కేంద్రం బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ ఫలితాలు విడుదల చేయగా బాపట్ల జిల్లా మొత్తం ఎన్డీఏ కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. జిల్లాలో జరిగిన ఆరు నియోజకవర్గాలలో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. తొలి రౌండు నుంచి కూటమి అభ్యర్థులు ఆధిపత్యం కొనసాగిస్తూ విజయం వైపు ముందుకు సాగారు. గడిచిన ఎన్నికలలో వైసిపి ఎమ్మెల్యేగా గెలిచిన వారు సైతం ప్రస్తుత ఎన్నికలలో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. తెలుగుదేశం పార్టీకి భారీ విజయం రావడానికి జనసేన శ్రేణులు కీలకపాత్ర పోషించారు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి అభ్యర్థులుగా ప్రకటించిన ప్రతి ఒక్కరిని జన సైనికులు ఆదరించారు. ప్రస్తుత ఎన్నికలలో అభ్యర్థుల విజయంలో వారు చేసిన కృషిని టిడిపి శ్రేణులు అభివర్ణిస్తున్నారు.

### బాపట్ల ఎమ్మెల్యేగా వేగేశన నరేంద్ర వర్మ విజయం

బాపట్ల ఎమ్మెల్యేగా తెలుగుదేశం పార్టీ తరఫున బరిలో నిలిచిన వేగేశన నరేంద్ర వర్మ ఘన విజయం సాధించారు. తొలి రౌండు నుంచి వైసీపీ అభ్యర్థి కోన రఘుపతి పై ఆదిపత్యం కొనసాగిస్తూ భారీ మెజారిటీ సాధించారు. గత రెండు పర్యాయాలు బాపట్ల నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కోన రఘుపతి మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధిస్తానని ధీమాతో ఎన్నికల బరిలో నిలవగా ప్రజాతీర్పు ముందు ఆయన వెనకడుగు వేయాల్సి వచ్చింది. బాపట్లలో ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైన సమయం నుండి ఏ రౌండ్ లోను ముందు వరసలో కొనసాగలేదు మొత్తం 15 రౌండ్లలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆదిపత్యం కొనసాగించి 27,768 ఓట్ల మెజారిటీతో భారీ విజయం నమోదు చేసుకున్నారు. విజయం ఖరారు అయిన అనంతరం బాపట్లలో టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చి సీట్లు గెలిపించుకొని సంబరాలు చేసుకున్నారు.

### వేమూరులో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

వేమూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి నక్కా ఆనందబాబు విజయాన్ని నమోదు చేశారు. గత ఎన్నికలలో వేమూరు అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందిన నక్కా ఆనందబాబు ఈసారి గెలుపుపై మరింత ధీమా తో ముందుకు సాగుతూ కార్యకర్తలలో ఉత్సాహం తీసుకొచ్చారు. మంగళవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ లో వేమూరు వైసీపీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబుపై 21 516 ఓట్ల మెజార్టీతో నక్కా ఆనందబాబు విజయం సాధించారు. కౌంటింగ్ ప్రారంభంలో ఇరువురు అభ్యర్థులు పోటాపోటీగా ఓట్లు సాధించడంతో కార్యకర్తలలో టెన్షన్ నెలకొంది. ఎన్నికల కౌంటింగ్ పూర్తి అయ్యేసరికి వరికూటి అశోక్ బాబు పై నక్కా ఆనందబాబు పూర్తిస్థాయి మెజారిటీతో విజయం సాధించారు. వేమూరులో టిడిపి శ్రేణులు బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు.

### రేపల్లె ఎమ్మెల్యేగా అనగాని విజయం

రేపల్లె శాసనసభ్యుడుగా అనగాని సత్యప్రసాద్ వరుసగా మూడోసారి విజయాన్ని నమోదు చేశారు. గత రెండు పర్యాయాలు రేపల్లె ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన వైసీపీ ప్రభంజనంలోనూ రేపల్లెలో విజయం నమోదు చేశారు. ప్రస్తుత జరిగిన ఎన్నికలలో ప్రజలు ఆయన వైపే నిలబడి ఆయనను అఖండ మెజారిటీతో మరోసారి శాసనసభకు పంపించారు. బాపట్ల జిల్లాలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన వారిలో అనగాని సత్య ప్రసాద్ ముందు వరుసలో నిలిచారు. రేపల్లె వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన ఈపూరి గణేష్ పై అనగానే సత్యప్రసాద్ 44018 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఆయన విజయం పట్ల టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు.

### చీరాల ఎమ్మెల్యేగా కొండయ్య విజయం

చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యేగా మాల కొండయ్య విజయం సాధించారు. చీరాల నియోజకవర్గం నుండి ప్రముఖ అభ్యర్థులు బరిలో నిలవగా ఆఖరికి ఎన్నికల ముగిసిన సమయానికి చీరాల అభ్యర్థి 22,558 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు చీరాల నుండి త్రిముఖ పోటీ నెలకొన్న నేపథ్యంలో ప్రజలు టిడిపి వైపు మొగ్గు చూపారు. గత ఎన్నికల్లో వైసీపీ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన కరణం బలరాం కొడుకు కరణం వెంకటేష్ ప్రస్తుత ఎన్నికలలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఆమంచి కృష్ణమోహన్ పోటీ చేయటంతో చీరాలలో ఉత్కంఠ నెలకొంది. ఉత్కంఠలో మాలకొండయ్య విజయం సాధించడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు.

### పర్చూరు ఎమ్మెల్యేగా ఏలూరు సాంబశివరావు విజయం

పర్చూరు ఎమ్మెల్యేగా ఏలూరు సాంబశివరావు మరోసారి విజయం సాధించారు. ప్రస్తుత ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ఏలూరు సాంబశివరావుకు ప్రజలు మరోసారి పట్టం కట్టారు. పర్చూరు వైసీపీ అభ్యర్థిగా యడం బాలాజీ బరిలో నిలవగా ఆయనపై ఏలూరు సాంబశివరావు 24, 138 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. వరుసగా మరోసారి విజయం సాధించడంతో టీడీపీ శ్రేణులు సంబరాలలో మునిగిపోయారు.

### అద్దంకి ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్


అద్దంకి ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్ ఘన విజయం సాధించారు. అద్దంకి నియోజకవర్గం ఎమ్మెల్యే కొనసాగుతున్న ఆయన మరోసారి అద్దంకి నియోజకవర్గం నుండి బరిలో నిలవగా ప్రజలు ఆయనను 25వేల 70 ఓట్ల మెజారిటీతో గెలిపించారు. వైసీపీ అభ్యర్థి హనీమిరెడ్డి పై ఆయన విజయం సాధించారు.



# ఉమ్మడి ప్రకాశంపై పసుపు తుపాను



**మొదటి పేజీ తరువాయి** ఎగురవేసింది. ఒంగోలు, సంతనూతలపాడు, కొండపి, అద్దంకి, పర్చూరు, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, కందుకూరు నియోజకవర్గాలలో భారీ మెజార్టీలతో అభ్యర్థులు గెలిచారు. అటు బాపట్ల పార్లమెంట్ పరిధిలోని ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలోను టిడిపి విజయకేతనం ఎగురవేయడం జరిగింది. ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం నుంచి టిడిపి తన మొదటి రౌండ్‌లో ఆధిక్యం దిశగా ముందుకు వెళ్లింది. రౌండ్లు పెరిగే కొద్ది



టిడిపి అభ్యర్థులు భారీ ఆధికత్య వైపు దూసుకొని వెళ్లారు. దీంతో ఉమ్మడి ప్రకాశం రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా టిడిపి భారీ విజయం సాధించడం జరిగింది. టిడిపి అభ్యర్థులు తమ సత్తా చాటుతుండటంతో కొన్ని కేంద్రాల నుంచి వైకాపా అభ్యర్థులు రెండు రౌండ్లు పూర్తయ్యే సరికి కౌంటింగ్ కేంద్రాల నుంచి వెళ్లిపోయారు. పసుపు తుఫాను ప్రభంజనంతో సార్వత్రిక ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించడంతో టిడిపి శ్రేణులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నారు. ఎప్పుడూ ఊహించని విధంగా ఓటర్లు తమ తీర్పును ఇవ్వడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సవాల్లో మునిగిపోయారు.



# ఆస్తి పంపకం ఎలాగో తెలుసా.?

హిందు కుటుంబాలలో ఆస్తి పంపకం ఎలాగో తెలుసా హిందు కుటుంబ ఆస్తి పంపకం రెండు అంశాల ప్రాతిపదికన జరుగుతుంది.

ఒకటేమో స్వార్జితం. రెండోదేమో పిత్రార్జితం.

2005 నాటి హిందు వారసత్వ చట్టం1956 సవరణ ప్రకారం.. తండ్రి వారసత్వ ఆస్తిలో కూతురికి కొడుకుతోపాటు సమాన హక్కు ఉంటుంది. కూతురికి పెళ్లైనా కూడా ఆమె హక్కు ఎక్కడికీ పోదు

**పిత్రార్జిత ఆస్తి అంటే?**

ఎవరైనా ఒక పురుషునికి తన తండ్రి, తాత, ముత్తాత నుంచి వారసత్వం గా లభించిన ఆస్తిని పిత్రార్జితం అంటారు. ఆస్తి రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి స్వయంగా ఆర్జించిన ఆస్తి, రెండోది వారసత్వంగా లభించిన ఆస్తి.

తన సంపాదనతో కూడబెట్టిన ఆస్తిని స్వార్జితం అంటారు. వారసత్వంగా లభించిన ఆస్తిని పిత్రార్జితం అంటారు. పిత్రార్జిత ఆస్తిలో ఎవరెవరికి భాగం ఉంటుంది?

ఒక పురుషుడి పిత్రార్జితంలో పిల్లలకు, భార్యకు సమాన హక్కులు ఉంటాయి.

ఉదారహణకు, ఏదైనా ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి ముగ్గురు పిల్లలు ఉంటే, పిత్రార్జిత ఆస్తిలో ఆ వ్యక్తి ముగ్గురు పిల్లలకు, మరియు భార్యకు సమాన భాగాలు లభిస్తాయి.

**పిత్రార్జితం విక్రయించే నియమాలు ?**

పిత్రార్జితంలో చాలా మందికి వాటాలు ఉంటాయి కాబట్టి, ఆ ఆస్తిని అమ్మడంపై చాలా కఠిన నియమాలు ఉన్నాయి. పిత్రార్జిత ఆస్తి విక్రయించడానికి భాగస్తులందరి అనుమతి తీసుకోవడం తప్పనిసరి అవుతుంది. ఎవరైనా ఒకరు దీనికి ఒప్పుకోకపోయినా ఆ ఆస్తిని విక్రయించడం కుదరదు. కానీ భాగస్తులందరూ ఆస్తి అమ్మడానికి రాజీ అయితే ఆ పిత్రార్జితాన్ని విక్రయించవచ్చు.

**రెండో భార్య పిల్లలకు కూడా సమాన హక్కు లభిస్తుందా?**

హిందూ వివాహ చట్టం ప్రకారం మొదటి భార్య ఉండగా రెండో వివాహం చేసుకోవడం చట్టవిరుద్ధం అవుతుంది. కానీ మొదటి భార్య మరణించిన తర్వాత ఎవరైనా వ్యక్తి రెండో పెళ్లి చేసుకుంటే దానిని చట్టబద్ధమైనదిగా భావిస్తారు.అలాంటి పరిస్థితిలో రెండో భార్య పిల్లలకు కూడా అతని ఆస్తిలో వాటా లభిస్తుంది. స్వార్జిత ఆస్తిని దాని యజమాని తన జీవితకాలంలో లేదా చనిపోయిన తర్వాత వీలునామా ద్వారా ఎవరికైనా ఇవ్వవచ్చు.

**వీలునామా లేకుంటే?**

"పిత్రార్జితం కాకుండా స్వార్జిత ఆస్తి ఉన్నప్పుడు, అందులో ఆ వ్యక్తి భార్యకు, పిల్లలకు హక్కు ఉంటుంది. వారితోపాటు ఆ వ్యక్తి తల్లిదండ్రులు కూడా జీవించి ఉంటే, వారు తమ కొడుకుపై ఆధారపడి ఉంటే, వారికి కూడా ఆ ఆస్తిలో భాగం లభిస్తుంది" "ఆ వ్యక్తి తల్లిదండ్రులు ఆస్తిలో భాగం కోరుకోకుంటే, వారసులు ఎవరైనా వారి భాగాన్ని తీసుకుని, వారి బాధ్యతను చూసుకోవచ్చు". ఇది హిందూ వారసత్వ చట్టం హిందూ మతంలో ఉన్న వారితో పాటు బౌద్ధులు, సిక్కులు, జైనులకు కూడా వర్తిస్తుంది.

# కౌంటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తును పరిశీలించిన జిల్లా ఎస్పీ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఎన్నికల కౌంటింగ్ జరుగుతున్న బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో, పరిసర ప్రాంతాలలో పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మంగళవారం ఉదయం స్వయంగా పరిశీలించారు. కౌంటింగ్ కేంద్ర ప్రధాన ద్వారం నుండి 100 మీటర్ల, 200 మీటర్ల, 500 మీటర్ల పరిధిలలో వాహనాల తనిఖీ నిమిత్తం ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను, సిబ్బంది నిర్వహిస్తున్న విధులను, వాహనాల పార్కింగ్ ప్రదేశాలలో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్పీ పరిశీలించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వివిధ పార్టీల అభ్యర్థులు వారి ఏజెంట్లు, కౌంటింగ్ కేంద్రంలో విధులు నిర్వహించడానికి వచ్చే ఉద్యోగస్తులు తప్ప ఇతరులను అనుమతించరాదని, వాహనాలలో ఏవైనా అవాంఛనీయ ఘటనలకు పాల్పడడానికి ఉపయోగించే వస్తువులు, ఆయుధాలు వుంటే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి తగిన చర్యలు తీసుకోవాలని, ప్రధాన ద్వారం వద్ద విధులు నిర్వహించే సిబ్బంది సంబంధిత అదికారుల నుండి జారి చెయ్యబడిన గుర్తింపు కార్డులు వున్న





ఉద్యోగస్తులను, గుర్తింపు కార్డుతో పాటు ఫామ్ 18 వున్న ఏజెంట్లను, పార్టీ అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపాలని, ఇతరులకు అనుమతి లేదని, కౌంటింగ్ కేంద్రాల వద్ద, గ్యాంగ్ వే లలో విధులు నిర్వహించే సిబ్బంది మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, కౌంటింగ్ కేంద్రాలలో ఎవరైనా ఇతరులను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన, ఘర్షణలకు పాల్పడిన అటువంటివారిని కౌంటింగ్ కేంద్రం నుండి బయటకు తీసుకువచ్చి వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. పోలీస్ అధికారులు సిబ్బంది అందరూ సంయమనంతో వ్యవహరిస్తూ, నిష్పక్షపాతంగా నిబద్ధతతో సమర్థవంతంగా విధులు నిర్వహించి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ కూడా ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పెట్రోలింగ్, మొబైల్ పార్టీలు, పికెట్ లలో ఉండే పోలీస్ సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వహించాలని, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేవరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ ను కఠినంగా అమలు పరచాలని, ఎక్కడ కూడా నలుగురు గురించి గుమిగూడ కుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

## హ్యాట్రిక్ హీరో ఎమ్మెల్యే అనగాని

రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గ చరిత్రలో హ్యాట్రిక్ మొదటిసారి 40018 ఓట్ల మెజార్టీతో అనగాని ఘనవిజయం చేసిన అభివృద్ధి అఖండ మెజారిటీకి మార్గం ఆంధ్రప్రదేశ్ సాధారణ ఎన్నికల ఫలితాలలో నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్య ప్రసాద్అఖండ మెజార్టీతో గెలుపొందారు. రేపల్లె నియోజకవర్గ చరిత్రలో హ్యాట్రిక్ హీరోగా సుస్థిర స్తానం సంపాది%శీ%చారు. గత అసెంబ్లీ ఎన్నికల కంటే ఇప్పుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుని అనగానికి అఖండ మెజార్టీ అందించారు ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రారంభం నుంచి మెజార్టీతో దూసుకుపోతూ 19 రౌండ్లు పూర్తయ్యేసరికి 40,018 ఓట్లు మెజార్టీతో తన సమీప ప్రత్యర్థి గణేష్ పై విజయం సాధించారు పోస్టల్ బ్యాలెట్లు ఓట్ల లెక్కింపు



నుంచి ప్రారంభమైన అనగాని మెజార్టీ ప్రతి రౌండ్ కు ప్రజలు పూర్తి మెజార్టీని అందిస్తూ 19 రౌండ్ల వరకు మెజార్టీ అందించి అఖండ విజయాన్ని చేకూర్చారు వైసిపి అభ్యర్థి ఎక్కడ అనగానికి గట్టి పోటీ ఇవ్వలేకపోయారు.భారీ మెజార్టీ తో హ్యాట్రిక్ సాధించిన రేపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ . బాపట్ల లో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కౌంటింగ్ సెంటర్లో ఒకటి నుండి 19 రౌండ్లలో ఆధిక్యత ఇలా ఉంది 2 రెండవ రౌండ్లో-7823,3 మూడవ రౌండ్ లో-11286,6 ఆరో రౌండ్ లో- 19,316,9 వ రౌండ్ లో-23893,10 వ రౌండ్ లో-25621,12 వ రౌండ్ లో- 27174, 13 వ రౌండ్ లో -28,617, 16 వ రౌండ్ లో 35217, 17 వ రౌండ్ లో36018, 18 వ రౌండ్ లో 39277. 19 వ రౌండ్ లో 40018 ఓట్లు మెజారిటీతో అనగాని సత్యప్రసాద్ హ్యాట్రిక్ సాధించారు.

## స్వామికి మళ్లీ పట్టం

- కొండేపి కోటపై టీడీపీ జెండా
- వరుసగా మూడోసారి స్వామి ఘన విజయం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మే 13వ తారీకు జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కొండేపి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి మూడవసారి ముచ్చటగా ఎమ్మెల్యే గా ఘన విజయం సాధించి కొండేపి కోటపై టిడిపి జెండా ఎగరవేసి ఎప్పటికీ కొండేపి కోట నాదే అని సగర్వంగా ఎమ్మెల్యే స్వామి చాటి చెప్పారు. మంగళవారం ఎమ్మె ల్యేల ఎన్నికల కౌంటింగ్ జరగగా ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి ప్రతి రౌండ్ లోను వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఆదిమూలపు సురేష్ పై ఆధి క్యత కనపరుస్తూ ఉన్నారు. ఎమ్మెల్యే స్వామి మూడోసారి ముచ్చటగా మంత్రి ఆదిమూలపు సురేష్‌పై 23,511 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. ముఖ్యమంత్రి జగన్ ఎమ్మెల్యే స్వామిని ఎలాగైనా ఓడించాలని ఓటమి ఎరుగునటువంటి మంత్రి ఆదిమూలపు సురేష్‌ను ఎర్రగొండపాలెం నుండి తీసుకొచ్చి కొండేపి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. మంత్రి ఆదిమూలపు సురేష్ కొండేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినప్పుడు నుండి తన సాయిశక్తుల తన గెలుపు కోసము నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఎన్నికలలో కచ్చితంగా విజయం సాధిస్తానని నమ్మకంతో మంగళవారం ఉదయం వరకు ఉన్నా రు. జగనన్న ఇచ్చిన సంక్షేమ పథకాలు తీసుకున్న లబ్ధిదారులు తనను గెలిపిస్తారని సురేష్ ఆశతో ధీమాగా ఉన్నారు. మంగళవారం ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుండి ఎమ్మెల్యే స్వామి ప్రతి రౌండ్ లోను మంత్రి సురేష్ పై ఆధిక్యత కొనసాగిస్తూ చివరకు భారీ విజయాన్ని పొందు కొని మంత్రి అయినా, ఎవరైనా నాతో పోటీ యా జాగ్రత్త అని మూడోసారి ఎమ్మెల్యేగా ఎమ్మెల్యే స్వామి విజయ బావుట ఎగరవేశారు. కొండేపి ఎస్సీ నియో జకవర్గంలో టిడిపికి కంచుకోటగా ఉన్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా టిడిపికి వచ్చే సీట్లలో కొండేపి కూడా ఒకటిగా టిడిపి అధిష్టానం గుర్తించింది. అంత మాత్రమే కాకుండా కొండేపి నియోజ కవర్గంలో 6 మండలాలపై దామచర్ల కుటుంబము ఆధిపత్యం తో పాటు, ఎమ్మెల్యే డాక్టర్



స్వామి ఆరు మండలాల్లోని నాయకులు కార్యకర్తలను సమిష్టిగా ఒకటిగా చేసి పార్టీ విజయం కోసం పనిచేయాలని ఆదేశాలు ఇచ్చా డు. తెలుగుదేశం పార్టీ కార్యనిర్వా హక కార్యదర్శి దామచర్ల సత్య ఎమ్మెల్యే స్వామి విజయం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసి ఎమ్మెల్యే స్వామి విజయానికి బాటలు వేశారు. ఎమ్మెల్యే డాక్టర్ స్వామి కొండపిలో మూడుసార్లు ఓటమి ఎరగని ఏకైక ఎమ్మెల్యేగా చరిత్ర సృష్టించారు. అంతేకాకుండా రాష్ట్ర క్యాబినెట్‌లో ఉన్న మంత్రి సురేష్‌ను ఎమ్మెల్యే స్వామి ఓడించి తెలుగు ప్రజల దృష్టిని ఆకర్షించారు. ఎమ్మెల్యే డాక్టర్ స్వామి మూడోసారి గెలవడంతో ఎమ్మెల్యే డాక్టర్ స్వామి చంద్రబాబు ప్రభు త్వంలో మంత్రి పదవి ఖాయమని నాయకులు, కార్య కర్తలు భావిస్తు న్నారు. రాష్ట్రంలో చంద్రబాబు అధికారంలో రావడంతో పాటు, కొండేపి ఎమ్మెల్యేగా మూడోసారి ఎమ్మెల్యే డాక్టర్ స్వామి విజయాన్ని కైవసం చేసుకోవడంతో కొండేపి నియోజకవర్గంలోని కొండేపి, టంగు టూరు, జరుగుమల్లి, సింగరా యకొండ, పొన్నలూరు, మర్రిపూడి మండలా లలో నాయకులు, కార్య కర్తలు బాణసంచా పేల్చుతూ ఆనంద సంబరాల్లో మునిగి పోయారు. గత ఐదు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న నిరీ క్షణ వైకాపా ఓటమి పా లు కావటం, చంద్రబాబు తిరిగి ముఖ్య మంత్రిగా రావ టంతో కొండేపి నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆనంద సం తోషాల మధ్య సంబరాలు జరుపుకొని పండగ వాతావరణం నెలకొల్పారు.

# జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంది: జిల్లా ఎస్పీ







బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా జిల్లాలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ నుండి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలో ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉంటే సంబంధిత పోలీస్ అధికారులను అప్రమత్తం చేసేందుకు ఎస్పీ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా ఐటీ కోర్ విభాగం, కమ్యూనికేషన్ విభాగం, నిఘా విభాగాలను ఒకచోటుకు చేర్చి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది. కంట్రోల్ రూమ్ నుండి జిల్లాలోని పరిస్థితులను, ఎన్నికల సరళిని, డ్రోన్ విజువల్స్ ను పరిశీలిస్తూ ఎక్కడైనా ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉంటే సంబంధిత పోలీసు అధికారు లను అప్రమత్తం చేస్తున్నారు. డ్రోన్ విజువల్స్ ఆధారంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద, వాటి పరిసరాలలో, పార్కింగ్ ప్రదేశాలలో నిఘా వుంచారు. అనుమతి లేని వ్యక్తులు రెడ్ జోన్ పరిధిలో సంచరిస్తున్న, ఎక్కడైనా గుంపులుగా ప్రజలు చేరుతున్న వెంటనే కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా ఆ ప్రదేశాలలో విధులు నిర్వహించే పోలీస్ అదికారులను అప్రమత్తం చేసి ఎవరు గుంపులుగా చేరకుండా, సంచరించకుండా చర్యలు తీసుకుంటు న్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఎన్నికల కౌంటింగ్ అనంతరం పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలు, ఇతర ప్రజలు ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, సభలు సమావేశాలు నిర్వహించరాదన్నారు. బాణాసంచా కాల్చరాదని, నలుగురు కంటే ఎక్కువ మంది గుమిగూడరదని, రాజకీయాలలో గెలుపోటములు సహజమని, ప్రజలు, వివిధ పార్టీల కార్యకర్తలు సం యమనంతో వ్యవహరిం చాలని, ఇతరులను కించపరిచే విధంగా, రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయరాద ´న్నారు.ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించి గొడవలకు, ఘర్షణలకు పాల్పడిన, శాంతి భద్రతల సమస్యలు తలెత్తే విధంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఘర్షణలకు పాల్పడిన వారిపై రౌడీ షీట్ తెరు స్తామని హెచ్చరించారు. కావున ప్రజలు, వివిధ రాజకీయ పార్టీ కార్యకర్తలు సంయమనంతో వ్యవహ రించాలని, ఘర్షణలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్పీ సూచించారు.

# గునుపూడి ఇంటిదగ్గర తెదేపా నాయకుల సంబరాలు





పొదిలి మేజర్ న్యూస్ : గునుపూడి భాస్కర్ నివాసం వద్ద మంగళవారం తెలుగుదేశం పార్టీ విజయం సాధించినందుకు మార్కాపూర్ నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి శాసనసభ్యులుగా ఎన్నికైన సందర్భంగా కందుల నారాయణరెడ్డి కి ఘనవిజయం సాధించినందుకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి



మరియు కందుల నారాయణ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు ప్రత్యేకంగా జిల్లా మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఇంటిదగ్గర సంబరాలతో కోలాహలంగా మారిన తెలుగుదేశం పార్టీ నాయకుల సంబరాలు......

ఎన్డీఏ కూటమికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం నాయకులు భతుల వెంకటేష్ యాదవ్, మండల టిడిపి నాయకులు యాసీన్ ముస్లిం మైనారిటి అధ్యక్షులు రసూల్, షేక్ కాలేశా, మహిళా టిడిపి నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామల, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు

## 14,604 మెజారిటీతో ఉగ్ర విజయం

**- ప్రజలతో మమేకమే ఉగ్ర విజయానికి సోపానం**

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి టీడీపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తన సమీప వైకాపా అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌పై 14,604 మెజార్టీతో విజయం సాధించారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచే శాసనసభ్యునిగా గతంలో తనకు నియోజకవర్గంలో ఉన్న విస్తృత పరిచయాలతోపాటు స్థానిక పరిస్థితులు అవగాహనతో ఉగ్ర నరసింహారెడ్డి నాయకత్వాన్ని ప్రజలు బలపరిచారు. కనిగిరి నియోజకవర్గ రాజకీయాలలో రెండు ధపాలుగా



ఓటమికి గురైనప్పటికి ప్రజా క్షేత్రంలో టీడీపి విధానాలతో ఓటర్లను చైతన్య పరచడంతోపాటు అధికార పార్టీ ఆగడాలను ఎండగట్టడంలో సఫలీ కృతం అయ్యారు. దీనికి తోడు తెదేపా ను కని పెట్టుకొని వైకాపా పాలనలో మూసి వేయబడిన అన్నా క్యాంటీన్‌ను తన స్వస్థలంలో నిర్వహిస్తూ అక్కడి నుంచే పార్టీ కార్యకలాపాలు పర్యవేక్షిస్తూ కార్యకర్తల్లో ధీమా కలిగించడమే ఉగ్ర గెలుపుకు సోపానమని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అలాగే గత రెండు ధపాలుగా ఓటమి కావడం ఫలితంగా వచ్చిన సానుభూతితో ఓటర్లు ఉగ్రకు ఊతమిచ్చారు. అధికార ప్రభుత్వం వృద్ధులకు పింఛన్లు భరోసా ఇస్తున్నా జననీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించి వందలాది మందికి కంటి చూపు కోల్పయిన వారికి వెలుగు నివ్వడం ఈ ఎన్నికల్లో కలిసొచ్చిందని భావిస్తున్నారు. దీనికి తోడు తన ప్రత్యర్థి దద్దాల నారాయణ యాదవ్ నియోజకవర్గ రాజకీయాలకు కొత్త కావడం అతని ఆర్థిక పరిస్థితులు కూడా మైనస్‌గా మారి ఉండ వచ్చునని ఎన్నికలలో అనుభవం గడించిన ద్వితీయ శ్రేణి నాయకులు భావిస్తున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే ఎన్డీఏ కూటమి బలపరచిన అభ్యర్థి కావడం ఆయన గెలుపుకు దోహద పడిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## సంతమాగులూరు గడ్డ.. గొట్టిపాటి అడ్డ

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : 2024 సార్వత్రిక ఎన్నికలలో స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ఐదవ సారి వరుసగా విజయ దుందుభి మోగించారు నిత్యం ప్రజలతో మమేకమై పోతూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ వాటిని పరిష్కరించడంలో ఆయన తన మార్కు" ప్రజలలో " కొనసాగిస్తున్నారు 2004 సంవత్సరంలో



మార్టూరు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా 2014లో వైసీపీ అభ్యర్థిగా గెలుపొంది కొన్ని ప్రత్యేక పరిస్థితులలో టిడిపిలో చేరిపోయారు 2019 సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయాన్ని సాధించారు వైసిపి ప్రభుత్వం గడిచిన ఐదు సంవత్సరాల లో ఆయన ఆర్థిక మూలాలపై దాడి చేసిన మొక్కవోని ధైర్యంతో పోరాటం చేశారు తప్ప ఎక్కడ తగ్గలేదు ఆ వ్యక్తిత్వం ఆయనను మరో అడుగు ముందుకు వేసి 2024 సార్వత్రిక ఎన్నికలలో 25వేల మెజారిటీతో తన ప్రత్యేకతను చాటుకున్నారు మండలంలో 2024 సార్వత్రిక ఎన్నికలలో వైసీపీకి పట్టుకొమ్మలుగా ఉన్న గ్రామాలలో సైతం వైసిపి మెజార్టీని తగ్గించి మండలం నుండి సుమారు 3300 పై చిలుకు మెజార్టీ సాధించారు ఈ విజయాన్ని సాధించడంలో బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు మండలంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు రమేష్ బాబు సోదరుడు ఎన్నారై తేలప్రోలు సుబ్బారావు సహకారంతో రెండుసార్లు కరోనా సోకిన సమయంలో మండలంలోని అనేక గ్రామాలకు ప్రతి ఇంటికి 10 కేజీలు బియ్యం కూరగాయలు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి పార్టీకి చేదోడు వాదోడుగా నిలిచారు స్థానికంగా అట్లా చిన్న వెంకటరెడ్డి వాసు రెడ్డి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు గురు యాదవ్ గారి పత్రి వెంకటరావు కంచేటి మురళి తదితరులు పార్టీకి కృషి చేశారు

## వైసిపి ప్రలోభాలకు లొంగని అద్దంకి ఓటర్లు

**ఎమ్మెల్యే గొట్టిపాటి**

అద్దంకి, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో గెలుపుపై అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడారు. వైసీపీ అన్ని వర్గాలను దోపిడీచేసిందని ఆరోపించారు. సమాజం అసహ్యించుకునే విధంగా వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు పనిచేశారని ధ్వజమెత్తారు. వైసీపీ ఎన్ని ప్రలోభాలు, ఒత్తిళ్లకు గురిచేసినా లొంగకుండా ప్రజలు స్పష్టమైన తీర్పుఇచ్చారన్నారు. చంద్రబాబు హయాంలోనే ప్రజలకు భరోసా ఉంటుందని నమ్మి అందరినీ గెలిపించారని వెల్లడించారు. అద్దంకి నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అద్దంకి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడుపుతానన్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కు, తమ విజయానికి సహకరించిన నియోజకవర్గ ప్రజలకు అభినందనలు తెలిపారు.



## అద్దంకిలో గొట్టిపాటి రవికుమార్ ఘనవిజయం

**ఒక్క రౌండ్ మినహా అన్ని రౌండ్లో తెదేపా ఆధిక్యం**

**అద్దంకి పట్టణం. ఐదు మండలాల్లో తెదేపా ముందంజ**

**24890 ఓట్ల మెజార్టీ...నేతల సంబరాలు**



అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా తెదేపా తరపున పోటీ చేసిన గొట్టిపాటి రవికుమార్ తన సమీప ప్రత్యర్థి వైకాపాకు చెందిన పాణెం చిన్నహనిమిరెడ్డిపై 24890 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఓట్ల లెక్కింపు మంగళవారం జరిగింది. మొత్తం 22రౌండ్లలో ఈవీఎం ఓట్లు, తపాలా ఓట్లను లెక్కించారు. 22 రౌండ్లకు గాను రెండో రౌండ్ మినహా మిగిలిన 21 రౌండ్లో తెదేపా పూర్తిస్థాయి ఆధిక్యం కనబరిచింది. మొత్తం 2,44,057 ఓట్లకు గాను 2,15,375 ఓట్లు పోలయ్యాయి. వీటితోపాటు 2702 తపాలా ఓట్లు నమోదయ్యాయి. సంతమాగులూరు,బల్లికురవ, అద్దంకి, జే.పంగులూరు, కొరిశపాడు మండలాల్లో ఓట్ల లెక్కింపు క్రమపద్ధతిలో ప్రారంభించారు. లెక్కింపు ప్రారంభమైన తొలి రౌండ్లో 1834ఓట్ల మెజార్టీని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ దక్కించుకున్నారు. రెండోరౌండ్లో వైకాపా అభ్యర్థికి 929 ఓట్ల మెజార్టీ లభించింది. మూడో రౌండ్ నుంచి122వ రౌండ్ వరకు తెదేపా స్పష్టమైన ఆధిక్యాన్ని కనబరిచింది. ఐదు మండలాలు, అద్దంకి పురపాలక సంఘం లోనూ తెదేపా అభ్యర్థికి ప్రజలు పట్టంకట్టారు. మొత్తంగా 22 రౌండ్లు, తపాలా ఓట్లను కలిపినట్లయితే తెదేపా అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ 1,16,418 ఓట్లు రాగా, వైకాపా అభ్యర్థి పాణెం చిన్న హనిమిరెడ్డికి 91,528 ఓట్లు వచ్చాయి. దీంతో 24,890 ఓట్ల మెజార్టీతో గొట్టిపాటి రవికుమార్ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## బి.ఎన్.విజయం..

**– వైసీపీ కంచుకోటను బద్దలుకొట్టి అత్యధిక మెజారిటీతో రికార్డు**

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః సార్వత్రికఎన్నికలకు తుది దశ అయిన కౌంటింగ్ మంగళవారం జరిగింది. ఈ కౌంటింగ్‌లో సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజేపీ కూటమి అభ్యర్థి బి.ఎన్.విజయకుమార్ 30 వేల మెజారిటీ ఓట్లుతో అఖండ విజయాన్ని సాధించారు. నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు ఊహించలేని విధంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బి.ఎన్.విజయకుమార్‌కు ఓట్లు పోలయ్యాయి. గతంలో ఎన్నడూ సంతనూతలపాడు నియోజక వర్గంలో ఇంత భారీ మోజర్టీ పొందిన అభ్యర్థులు లేరు. ప్రస్తుతం బి.ఎన్.విజయకుమార్ గెలుపుకి



అభ్యర్థి విజయానికి ప్రధానంగా సూపర్ సిక్స్ పథకాలతో పాటు ప్రభుత్వ వ్యతిరేకత, ప్రత్యర్థి స్థానికేతరుడు అన్న అంశాలతో పాటు అనేక అంశాలు విజయకుమార్‌కు కలసివచ్చాయి. దీంతో విజయం సులభతరంగా మారింది. వైసిపి కంచుకోటను బద్దలు కొట్టి అత్యధిక మెజారిటీతో బి.ఎన్.విజయ్‌కుమార్ రికార్డు సాధించారు. ప్రతి రౌండులోను సైకిల్ సత్తా చాటింది.

## మండలంలో టిడిపి పార్టీకి 2000 పైగా ఆధిక్యత

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలో తెలుగు దేశం పార్టీకి 2771 ఓట్ల ఆధిక్యత లభించింది. కందుకూరు నియోజక వర్గం ఓట్ల లెక్కింపు మంగళవారం నెల్లూరులో జరిగిన సంగతి తెలిసిందే. ఈ లెక్కింపులో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు 17000 పైచిలుకు ఓట్లతో గెలిచారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ ఇంటూరికి ఆధిక్యత లభించింది. ఉలవపాడు మండలంలో 12 గ్రామ పంచాయతీల్లో 8 పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీ ఆధిక్యత సాధించింది. కేవలం నాలుగు గ్రామ పంచాయతీల్లో మాత్రమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఆధిక్యత లభించింది. ఉలవపాడు-362, కరేడు-465, భీమవరం-13, ఆత్మకూరు-240, మన్నేటికోట-289, చాగొల్లు-507, చాకిచర్ల-70, పెద్దపట్టపాలెం-825, గ్రామ పంచా యతీల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఆధిక్యత లభించింది. కేవలం 4 గ్రామ పంచాయతీల్లో మాత్రమే వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆధిక్యత లభించింది. రామాయ పట్నం-79, వీరేపల్లి-365, బద్దిపూడి 175, కిష్టాపురం-51 ఆధిక్యత లభించింది.

## హనుమంతునిపాడులో సంబరాలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. పసుపు సైనికులు తెలుగు జాతి గర్వపడిన రోజు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు ఉండి ఉంటే ఈరోజు ఎగిరి గంతు వేసే రోజు అయి ఉండేదని హనుమంతునిపాడు మండల నాయకులు అన్నారు.



మన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడానికి కృషి చేసిన ప్రతి కార్యకర్త ఎంతో ఆనందంగా సంతోషంగా కేరింతలు పెడుతూ పసుపు రంగు చల్లుకుంటూ ఆకు సువ్వలు విసురుతూ పసుపు జెండాలను రెపరెపలాడించి హనుమంతునిపాడు పంచాయితీని పసుపుమయం చేసిన హనుమంతుని పాడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# అద్దంకిలో కూటమి నేతల సంబరాలు





అద్దంకి, మేజర్ న్యూస్:సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో కూటమి అభ్యర్థులు భారీ విజయం సాధించారు. సంపూర్ణ విజయం సాధించడం పట్ల కార్యకర్తలు ఉత్సాహంగా సంబరాలు చేసుకున్నారు. ఉదయం 11 గంటలకే అద్దంకి నుంచి ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్ గెలుపు ఖాయం కావటంతో పట్టణంలోని పలుచోట్ల తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. బంగ్లా రోడ్డులో భారీఎత్తు బాణాసంచా కాలుస్తూ యువకుల్ని ఉత్సాహ పరిచారు.పురపాలక కార్యాలయం వద్ద కార్యకర్తలు బాణాసంచా కాల్చారు. ద్విచక్రవాహనాలపై యువకులు పట్టణంలోని అన్ని వీధుల్లో కేరింతలు కొడుతూ తిరిగారు.

## ఫార్మసీలో సెయింట్ ఆన్స్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయము, కాకినాడ వారు 2024 ఎప్రిల్ నెలలో నిర్వహించిన బి.ఫార్మసి మొదటి సం.1వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసి చీరాలకు చెందిన బి.ఫార్మసి విద్యార్థులు 90.19 శాతం ఫలితాలు సాధించారని కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయు క్తముగా ఒక ప్రకటలో తెలిపారు. బి.ఫార్మసి మొదటి సం.1వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో 90.19 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ డా.వి.వి.నాగేశ్వర రావు తెలిపారు. విద్యార్థులకు ఉత్తమ విద్యా బోధన, మంచి లైబ్రరి సౌకర్యం, అత్యాధునిక ప్రయోగశాలలు, ఉచితంగా ఇంటర్ నెట్, కమ్యూనికేషన్ స్కిల్స్ బోధన, అత్యాధునిక కంప్యూటర్ లాబ్ మొదలైన సౌకర్యాలను కలుగ చేయుటవలన ఈ ఫలితాలు సాధించగలిగామని కళాశాల సెక్రటరి, కరస్పాండెంట్ సంయుక్తముగా తెలిపారు. ఈ సందర్భంగా బి.ఫార్మసి విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ప్రిన్సిపాల్ ఆకాక్షించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థుల కృషిని, ఆధ్యాపకుల ప్రోత్సాహాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి. రమణ మూర్తి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఉత్తమ ఫలితాలు సాధించిన బి.ఫార్మసి విద్యార్థులను అభినందించారు.



## ప్రముఖ చిత్రకారుడు కూరపాటి వెంకట్రావు సంస్కరణ సభ

వేటపాలెం, మేజర్‌న్యూస్: ప్రశాంత్ రెడ్డి పంచ వృత్తుల భావప్రకటన వేదిక ఆద్వర్యంలో బాలల నైపుణ్యాల మనో వికాసం వర్క్ షాప్ ఓఆర్ఎస్ మండల పరిషత్ పాఠశాలలో విశ్రాంత చిత్రలేఖనం ఉపాద్యాయులు కల్పనా ఆర్ట్స్ అధినేత కీ.శే.కూరపాటి వెంకటరావు సంస్మరణ సభ జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్తు హైస్కూల్ పందిళ్ళ పల్లి బి.వెంకటేశ్వరరావు హెడ్మాస్టర్ అధ్యక్షత వహించారు. ముందుగా



చిత్రకారులు వెంకటరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వెంకటేశ్వర మాట్లాడుతూ, బాల బాలికలను చిత్రకారులుగా తీర్చి దిద్దటంలో కూరపాటి వెంకట్రావు అవిశ్రాంతంగా పని చేశారన్నారు. చీరాల చిత్రకారులు పద్మారావు మాట్లాడుతూ చిత్రలేఖనం ఉపాద్యాయులుగా కొనసాగినప్పటికీ కల్పనా ఆర్ట్స్ అధినేతగా అనేక చిత్రాలను చిత్రించారన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ యల్లమందా రెడ్డి, కూరపాటి నారాయణ, కర్న బాలానందం ఓఆర్ఎస్ స్కూల్ఉపాద్యాయులు కే.శ్రీనివాసరావు పింజుల శ్రీనివాసరావు, జిల్లా పరిషత్తు హైస్కూల్ పందిళ్ళపల్లి ఉపాద్యాయులు వేటపాలెం చిత్రలేఖనం కళాకారులు శేఖర్ ఆర్ట్స్ పాల్గొని కూరపాటి వెంకటరావు మరణం తీరని లోటని వారి సేవలు మరువలేనివనిగుర్తు చేసుకున్నారు.

## దాసళ్ళపల్లిలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసళ్ళపల్లి గ్రామంలో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా గ్రామంలో కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి ప్రతిపక్షంలో ఉండి ప్రజల మధ్య ఉంటూ ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఈరోజు ఎమ్మెల్యేగా గెలవడం ఎంతో సంతోషంగా



ఉందని ఆయన కనిగిరి నియోజకవర్గ ప్రజలందరికీ మంచి పరిపాలన అందించి మరెన్నో మంచి పదవులను విజయాలను అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుందరు వెంకట శ్రీరామ్ రెడ్డి, గట్ల కృష్ణారెడ్డి, కుందూరు శ్రీనివాసులు రెడ్డి, గట్ల వెంకటేశ్వర రెడ్డి, శ్యామల జయరాం రెడ్డి, తెలుగుదేశం పార్టీ మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు రుణ పడి ఉంటా

### - ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గం ప్రజలకు రుణ పడి వుంటానని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. 2650 ఓట్ల మెజారిటీతో ఘన విజయాన్ని అందించిన గిద్దలూరు నియోజకవర్గం ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తనకు ఘన విజయాన్ని అందించిన గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు చేతులెత్తి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. ఓటమి బాధలో వుండేవారిని బాధించే విధంగా కూటమి శ్రేణులు ఎటువంటి కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని కోరారు. త్వరలోనే సంబరాలు చేసుకుందామని, ప్రస్తుతానికి అందరూ సంయమనం పాటించాలని కోరారు.

## ఎంఎం కొండయ్య ఘన విజయం

### –చీరాల గడ్డపై టిడిపి జెండా–ఎంఎం కొండయ్య



చీరాల, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన మద్దులూరి మాలకొండయ్య మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో ఫలితాలలో ఘన విజయం సాధించారు. కనీవిని ఎరుగని రీతిలో ప్రత్యర్థులను చిత్తు చేసి అఖండ మెజార్టీతో ఎంఎం కొండయ్య విజయం సాధించడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య 71,360 ఓట్లు, వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ బాబుకు 50,802 ఓట్లు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్‌కు 41,295 ఓట్లు కైవసం చేసుకున్నారు. మొత్తం మీద ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య 22,558 ఓట్ల మెజార్టీతో విజయ దుంధభీ మోగించి, చీరాల గడ్డపై టిడిపి జెండాను ఎగురవేశారు. నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి కూటి విజయ ఢంకా మోగించడంతో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబరాలు జరుపుకుంటన్నారు.

## ప్రశాంత ఓట్ల లెక్కింపుకు పోలీసులు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: ప్రశాంతంగా ఓట్ల లెక్కింపు జరిగేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలను చేపట్టి విజయం సాధించార పట్టణ ప్రజలు కొనియాడుతున్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి భందోభస్తును పోలీసుల అధికారులు ఏర్పాటు చేశారు. ఎన్నికల ఫలితాల అనంతరం సాయంత్రం సమయంలో రోడ్లపైకి వాహనదారులు ఎగబడడంతో పోలీసులు వారిని అదుపు చేయడానికి పోలీసులు కొంత కఠినంగా వ్యవహరించాల్సి వచ్చింది.



రాష్ట్రంతో పాటు నియోజకవర్గంలో కూడా 144, 20 యాక్టు అమలులో ఉండడంతో పోలీసులుతమ విధులను అంకింత భావంతో నిర్వర్తించి ఎటువంటి అలజడులు జరగకుండా ప్రశాంత వాతావరణాన్ని ప్రజలకు కల్పించారు. శాంతి భద్రత ల పరిరక్షణకై పోలీసులు తీసుకున్న ప్రతి చర్యకు ప్రజలు కూడా సహకరించడంతో ఎన్నికల ఫలితాలు ప్రశాంతంగా ముగిశాయి.

## మండలంలో 144 సెక్షన్ అమలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా శాంతిభద్రతల దృశ్య జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు వేటపాలెం ఎస్సై జి.సురేష్ మాట్లాడుతూ మంగళవారం నుండి బుధవారం మధ్యాహ్నం వరకు 144వ సెక్షన్, 30



పోలీస్ యాక్ట్ ప్రకారంగా వేటపాలెం మండలంలో ముందుగా మైకు ద్వారా మండల ప్రజలకు సమా చారం అందించారు. ఈ మంగళవారం ఉదయం నుండే అమలు జరుగుతున్న 144 సెక్షన్ ప్రకారంగా రోడ్లపై తిరగకూడని అదే విధంగా జనం గుంపులుగా చేరకూడదని షాపులు రెండు రోజుల వరకు మూసి ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. పోలీస్ సిబ్బందితో ఈ ఉదయం 6 గంటల నుండి డ్యూటీలో నిమగ్నమైనట్లు ఎట్టి పరిస్థితులను ప్రజలు బయటకు రాకూడదని అలా అతిక్రమించి బయటకు వచ్చిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడినని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి.సురేష్‌తో పాటు పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## టిడిపి, జనసేన శ్రేణులు సంబరాలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అత్యధిక మెజార్టీతో రావ డంతో మండలంలోని అన్ని గ్రామాల్లో జనసేన టిడిపి శ్రేణులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామాల్లో బాణసంచా కాలుస్తూ రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు.

## మణికేశ్వరం ఆలయాలలో పూజలు నిర్వహించిన కూటమి కార్యకర్తలు

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామ కూటమి ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు మంగళవారం జరిగాయి. అద్దంకి ఎమ్మెల్యేగా 5వ సారి గొట్టిపాటి రవికుమార్ భారీ మెజారిటీ సాధించడంతో స్థానిక శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయం మరియు శ్రీ బాల త్రిపుర సుందరి ఆలయంలో 50 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి అద్దంకి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, అశోక్, బడావలి, అంజయ్య, మేకల ఆదినారాయణ, దాసరి బుల్లియ్య, తదితరులు పాల్గొన్నారు.



# పెళ్లి చేసుకుని..పిల్లల్ని కంటేనే అవకాశాలా?



ఇప్పుడు పెళ్లిచేసుకుని, పిల్లల్ని కంటేనే అవకాశాలు వస్తాయా? అన్నంతగా బాలీవుడ్ టూ టాలీవుడ్ లో వచ్చిన మార్పును గమనించవచ్చు. ఒకప్పుడు సినీ మార్కెట్ లో పెళ్లికాని భామలకుండే డిమాండ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. హీరోయిన్ అవ్వాలంటే కచ్చితంగా పెళ్లి కాకూడదు..పిల్లల్ని కనకూడదు అనే రూల్ లేకపోయినా అదే రూల్ పాటించి హీరోయిన్లు అయ్యే వారు. పెళ్లి చేసుకుంటే హీరోయిన్ అవకాశాలు రావనే బెంగ భయంతో! సినిమాలపై మోజు ఉన్నంత కాలం వివాహానికి దూరంగా ఉండేవారు. 35 ఏళ్లు వచ్చిన తర్వాత రిటైర్మెంట్ ఇచ్చి పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యేవారు.

కార్తికేయ కానీ ఇప్పుడు సన్నివేశం అందుకు రివర్స్‌లో కనిపిస్తుంది. ఇప్పుడు పెళ్లిచేసుకుని, పిల్లల్ని కంటేనే అవకాశాలు వస్తాయా? అన్నంతగా బాలీవుడ్ టూ టాలీవుడ్‌లో వచ్చిన మార్పును గమనించవచ్చు. ప్రస్తుత సినారేలో పెళ్లి కాని భామల కంటే పెళ్లైన భామ లకే ఎక్కువగా డిమాండ్ ఉంది. ఇంకా చెప్పాలంటే పెళ్లైన భామల నుంచి పెళ్లికాని భామలు పోటీని తట్టుకోలేకపోతున్నట్లే సన్నివేశం కనిపిస్తుంది. ఈ ఐదారేళ్లలో ఎంతో మంది కొత్త భామలు దిగుమతి అయ్యారు. కానీ పెళ్లైన భామల ఫాలోయింగ్‌ని మాత్రం ఇంతవరకూ అందుకుని ఓ రేంజ్‌కి వెళ్లిన పెళ్లికాని హీరోయిన్ పేరు ఒక్కటి కూడా కనిపించదు. తుపాకుల మోత సీనియర్ భామల్లో కరీనా కపూర్ ఇద్దరు పిల్లల తల్లైనా బాలీవుడ్‌ని దున్నేస్తుంది. రాణీ ముఖర్జీ లేడీ ఓరియేంటెడ్ చిత్రాలతో దూసుకుపోతుంది. అలియాభట్ పెళ్లైన ఏడాదే తల్లి అయింది. అయినా అవకాశాలు ఇంటి ముందు క్యూ కడుతున్నాయి. కాజల్ అగర్వాల్ కూడా తల్లి అయింది. సీనియర్ హీరోలంతా ఆమె డేట్ల కోసం ఎదురు చూడాల్సిన సన్నివేశం కనిపిస్తుంది. కత్రినా కైఫ్..దీపికా పదుకొణే త్వరలో తల్లి కాబోతున్నారు. సమంత, నయనతార, కియారా అద్వాణీ, పరిణితి చోప్రా కూడా వివాహితులే. వీళ్లంతా నటీమణులుగా ఎంతో బిజీగా ఉన్నారు. కొత్త అవకాశాలన్నీ వీళ్ల కౌంగిట్లోనే ముడి వేసుకున్నట్లు వీళ్ల చుట్టూనే కనిపిస్తున్నాయి. ఇలా పెళ్లైన వారు..పిల్లల్ని కన్న వారికే ఎక్కువగా అవకాశాలు వస్తున్నాయి. వీళ్ల పోటీని పెళ్లికాని భామలు తట్టుకోవడం కష్టంగానే కనిపిస్తుంది. పెళ్లైన భామల దూకుడు చూసి పెళ్లి చేసుకుని సినిమాల్లోకి రావడం బెటరా? అన్న ఆలోచన సైతం నవతరం భామల్లో మెదులుతుంది.

టాలీవుడ్ లో ఎంతో మంది నటులు హీరోలుగా పరిచయం అయ్యారు. వారిలో కొంతమంది మాత్రమే స్టార్స్ గా ఎదిగారు. అయితే కొంతమంది హీరోలు కెరియర్ ఆరంభంలో వరుస సక్సెస్ లు అందుకొని తరువాత వెనుకబడిన సందర్భాలు ఉన్నాయి. అయితే హీరోగా కెరియర్ ఆరంభంలోనే హ్యాట్రిక్ హిట్స్ అందుకున్న నటీనటులు చూసుకుంటే ముందుగా ఉదయ్ కిరణ్ కనిపిస్తాడు. అతను చిత్రం మూవీతో హీరోగా పరిచయం అయ్యాడు. ఆ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. తరువాత నువ్వునేను, మనసంతా నువ్వే సినిమాలు కూడా ఉదయ్ కిరణ్ ఖాతాలో బ్లాక్ బస్టర్ హిట్స్ గా చేరాయి. ఈ మూడు సినిమాలు అతన్ని స్టార్ ని చేశాయి. నాలుగో మూవీగా చేసిన కలుసుకోవాలని ఏవరేజ్ అయ్యింది. అయితే తరువాత ఆశించిన స్థాయిలో ఉదయ్ కిరణ్ కి సక్సెస్ లు రాలేదు. ఉదయ్ కిరణ్ కెరియర్ ఎలా నడిచింది. ఎలా మరణించాడు అనేది అందరికి తెలిసిందే. నెక్స్ట్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వరుసగా హ్యాట్రిక్ హిట్స్ అందుకున్నాడు.

# ఆరంభంలోనే హ్యాట్రిక్



గంగోత్రి మూవీతో హీరోగా పరిచయం అయిన అల్లు అర్జున్ తరువాత ఆర్య, బన్నీ సినిమాలతో వరుస బ్లాక్ బస్టర్ విజయాలు సొంతం చేసుకున్నాడు. ఈ మూడు సినిమాలు అతని ఇమేజ్ ని అమాంతం పెంచేశాయి. తరువాత అతని నుంచి వచ్చిన హ్యాపీ ఏవరేజ్ టాక్ తెచ్చుకుంది. మళ్ళీ వెంటనే దేశముదురు సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకున్నారు. చాలా కాలం తర్వాత యంగ్ హీరో రాజ్ తరుణ్ వరుసగా మూడు సినిమాలతో సక్సెస్ లు సొంతం చేసుకున్నాడు. ఉయ్యాల జంపాల, సినిమా చూపిస్త మామ, కుమారి 21ఎఫ్ చిత్రాలతో హ్యాట్రిక్ హిట్స్ దక్కించుకున్నాడు. అతని కెరియర్ లో కూడా నాలుగో మూవీ ఏవరేజ్ గానే నిలవడం విశేషం. ఈ ముగ్గురు స్టార్స్ కూడా వరుసగా నాలుగు విజయాలు కెరియర్ ఆరంభంలో సొంతం చేసుకోలేకపోయారు. ఇప్పుడు మరో యంగ్ హీరో కూడా వీరి జాబితాలో చేరాడు. నవీన్ పొలిశెట్టి ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ మూవీతో హీరోగా పరిచయం అయ్యాడు. నెక్స్ట్ జాతిరత్నాలు సినిమాతో సెకండ్ సక్సెస్ అందుకున్నాడు. రీసెంట్ గా అనుష్కతో కలిసి చేసిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సూపర్ హిట్ అయ్యింది. దీంతో హ్యాట్రిక్ సక్సెస్ లు అందుకున్న నాలుగో హీరోగా నవీన్ నిలిచాడు. ఇతను 4వ మూవీ ఏంటనేది ప్రస్తుతానికి క్లారిటీ లేదు. నవీన్ నాలుగో చిత్రంతో హిట్ కొడితే మిగిలిన హీరోలు సాధించలేని ఫీట్ ని టాలీవుడ్ లో అందుకున్నవాడు అవుతాడు.

# జయసుధ భక్తుడ్ని

ఈ మధ్యకాలంలో ఇతర భాష చిత్రాలు తెలుగులో రిలీజ్ అయ్యి సాలిడ్ సక్సెస్ అందుకుంటున్నాయి. మంచి కథ, కథనాలు ఉన్న మూవీస్ కి తెలుగు ప్రేక్షకులు బ్రహ్మారథం పడుతున్నారు. అందుకే క్యాస్టింగ్ ఎవరైనా మూవీస్ ని సూపర్ హిట్ చేస్తున్నారు. అలా ఇప్పటి వరకు తెలుగులో ఇతర భాషల నుంచి డబ్బింగ్ అయ్యి బ్లాక్ బస్టర్ హిట్ అయిన మూవీస్ చాలా ఉన్నాయి. సౌత్ ఇండియన్ సూపర్ స్టార్ రజినీకాంత్ సినిమాలకి తెలుగులో మంచి మార్కెట్ ఉంది. అలాగే కమల్ హాసన్, సూర్య, విక్రమ్, కార్తీ లాంటి స్టార్స్ తెలుగులో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్నారు. మలయాళం నుంచి మోహన్ లాల్ కూడా టాలీవుడ్ లో మన్యం పులి సినిమాతో సూపర్ హిట్ ఖాతాలో వేసుకున్నారు. అయితే ఇప్పటి వరకు రిలీజ్ అయిన తెలుగు డబ్బింగ్ సినిమాలలో అత్యధిక ప్రాఫిట్ అందుకున్న మూవీస్ మాత్రం తక్కువగానే ఉన్నాయి. వాటిలో మొదటి స్థానంలో ఉండేది విజయ్ ఆంటోనీ బిచ్చగాడు మూవీ. ఈ సినిమా కేవలం 50 లక్షల బ్రేక్ ఈవెన్ టార్గెట్‌తో రిలీజ్ అయ్యి ఏకంగా 16.80 కోట్ల షేర్ అందుకుంది. అంటే ఈ మూవీని తెలుగులో రిలీజ్ చేసిన నిర్మాతకి 16.20 కోట్ల ప్రాఫిట్ వచ్చింది. ఇప్పటి వరకు వచ్చిన డబ్బింగ్ సినిమాలలో ఇదే హైయెస్ట్ షేర్ పర్సెంటేజ్ అని చెప్పాలి. దీని తర్వాత కన్నడంలో రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన కాంతారా మూవీ తెలుగులో 2 కోట్ల బిజినెస్ వేల్యూతో రిలీజ్ అయ్యింది. మూవీ ఏకంగా 29.65 కోట్ల షేర్ ని లాంగ్ రన్ లో కలెక్ట్ చేసింది. ఈ మూవీ కలెక్షన్స్ ద్వారా తెలుగులో రిలీజ్ చేసిన గీతా ఆర్ట్స్ కి 27.65 కోట్ల ప్రాఫిట్ వచ్చింది. కన్నడ సినిమాకి ఈ స్థాయిలో రావడం టాలీవుడ్ చరిత్రలోనే ఫస్ట్ టైం అని చెప్పాలి. నెక్స్ట్ సూపర్ స్టార్ రజినీకాంత్ జైలర్ చిత్రం అత్యంత ప్రాఫిటబుల్ మూవీగా తెలుగులో నిలిచింది. 12 కోట్ల బిజినెస్ తో తెలుగులో రిలీజ్ అయిన జైలర్ మూవీ ఏకంగా 47.90 కోట్ల షేర్ వసూళ్లు చేసింది. ఓవరాల్‌గా 35.90 కోట్ల ప్రాఫిట్ ఈ సినిమా ద్వారా వచ్చింది. రజినీకాంత్ కెరియర్ లోనే తెలుగులో హైయెస్ట్ ప్రాఫిట్ అందుకున్న మూవీగా జైలర్ నిలిచింది.





# బాపట్ల బాహుబలి నరేంద్రవర్మ

**బాపట్ల అసెంబ్లీ చరిత్రలో దిమ్మ తిరిగే తీర్పు.. బాపట్లలో తెలుగుదేశానికి పట్టాభిషేకం**

**రెండు దశాబ్దాల తర్వాత తెలుగుదేశం జెండా రెపరెప**

**తొలిసారిగా విజయం సాధించిన వేగేశన నరేంద్ర వర్మ**

**27 వేల పైచిలుకు మెజార్టీ సాధించిన నరేంద్ర వర్మ**

**అంచనాలకు మించి బాపట్లలో సంచలనం**

**ప్రతి రౌండ్లో నరేంద్ర వర్మకు తిరుగులేని ఆధిక్యత**

బాపట్ల మేజర్‌న్యూస్: ప్రజలు ఇచ్చిన దిమ్మతిరిగే తీర్పుతో బాపట్ల నియోజకవర్గం గింగిరాలు తిరిగింది. రెండు దశాబ్దాల తరువాత ఈ నియోజకవర్గంలో పసుపు జెండా పట్టు సాధించింది. తెలుగుదేశం జెండా రెపరెపలాడింది. కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన వేగేశన నరేంద్ర వర్మ తొలిసారిగా శాసనసభ్యుడిగా భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. 2004 ఎన్నికల తర్వాత ఓటమి చవిచూస్తూ వస్తున్న తెలుగుదేశం పార్టీ ఈసారి దిమ్మతిరిగే మెజార్టీతో ఘన విజయం సాధించింది.

తన సమీప వైసిపి అభ్యర్థి కోన రఘుపతి పై వేగేసన నరేంద్రవర్మ 27,760ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. బాపట్లలో హెూరాహెూరీగా జరిగిన పోరులో తెలుగుదేశంపార్టీ దే పై చేయగా నిలిచింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి విస్కృతస్థాయిలో నరేంద్ర వర్మ విజయవకాశాలపై పార్టీ శ్రేణులు బలమైన ఆశాభావంతో ఉన్నారు. ఊహించినట్లే నరేంద్ర వర్మకు బాపట్ల నియోజకవర్గ జనం పట్టం కట్టారు. బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. బాపట్ల అసెంబ్లీ సీటును చంద్రబాబుకు కానుకగా ఇస్తానని ఎన్నికల ముందు ప్రకటించిన నరేంద్రవర్మ తన మాటను నిలబెట్టుకున్నారు. బాపట్లను గెలిపించి అధినేతకు కానుకగా ఇవ్వబోతున్నారు.స్వచ్ఛంద సామాజిక సేవా రంగాల్లో ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నారు నరేంద్ర వర్మ.ఇదే సందర్భంలో రాజకీయాల్లో రాణించాలనే తపనతో 2019లో తెలుగుదేశం పార్టీ టిక్కెట్ కోసం ప్రయత్నించి విఫలమయ్యారు. 2019లో తెలుగుదేశంపార్టీ బాధ్యుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఇక్కడి నుండి రెండోసారి పోటీ చేసి ఓడిపోయారు. తెలుగుదేశం పార్టీ ఓడిపోవడంతో తెలుగుదేశంపార్టీ పదవికి, శాసన మండలికి స్వచ్ఛందంగా ఆయన రాజీనామా చేశారు. అప్పటినుండి పార్టీ బాధ్యతలు భుజానికి ఎత్తుకున్న నరేంద్ర వర్మ పట్టు వదలని విక్రమార్కుడిలా తన సేవా కార్యక్రమాలతో పాటు రాజకీయ రంగాన క్షేత్రస్థాయిలో తెలుగుదేశంపార్టీని బలోపేతం చేసి అధినేత చంద్రబాబు దృష్టిలో పడ్డారు. రెండేళ్ల క్రితమే బాపట్ల పర్యటనకు వచ్చిన చంద్రబాబు బహిరంగ సభలో నరేంద్ర వర్మను అభ్యర్థిగా ప్రకటించారు. అప్పటినుండి పార్టీ కార్యక్రమాలలో తనదంటూ ఒక ఇమేజ్ ను ఏర్పరచుకున్నారు. ఇతరులకు సేవ చేసే అవకాశం రావడమే అదృష్టంగా భావించాలి. ఆవాస్తవాన్ని స్ఫూర్తిగా తీసుకున్న వేగేశన నరేంద్రవర్మ తన సేవాతత్పరత తో బాపట్ల నియోజకవర్గంలో సేవారంగ బ్రహ్మగా వాసికెక్కారు. వేగేశన ఫౌండేషన్ ద్వారా ఫౌండేషన్ ద్వారా నిరుపమాన సేవా కార్యక్రమాలకు నిదర్శనంగా నిలిచారు. అస్పృశ్యతకు తావే లేదని గుర్రం జాషువా రచనల స్ఫూర్తితో కుల మతాలకు అతీతంగా ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ ముందుండి వారిని ఆదుకునే నరేంద్ర వర్మ పదిమందికి మేలు చేయాలనే సంకల్పం తో నిరంతరం ప్రజా సేవ కోసం పరితపించే ఆదర్శ నేతగా, ధర్మదాత గా బాపట్ల నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలతో తన పని తీరును మెరుగు పరచుకుంటూ వస్తున్నారు. తాను పుట్టిన ఊరు పిట్టలవానిపాలెం నుండి ప్రతి పల్లెకు తన సేవా కార్యక్రమాలను విస్తరించారు నరేంద్ర వర్మ. పల్లెల్లో తాగునీటి అవసరాలు, విద్యారంగానికి చేయూత, వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చే క్రమంలో వేగేశన ఫౌండేషన్ ను ఒక మంచి సంస్థగా తీర్చిదిద్దేందుకు తన వంతు సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. రాయల్ మెరైన్ కంపెనీ ద్వారా కొన్ని వేల మందికి జీవనోపాధి కల్పిస్తున్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి యేడు బాపట్ల నియోజకవర్గంలో కర్లపాలెం, పిట్టలవానిపాలెం, బాపట్లలో ముస్లింలకు ఇఫ్తార్ విందుఏర్పాట్లుచేస్తారు నరేంద్ర వర్మ. మసీదుల్లో మౌజన్ ఇమామ్ లకు పారితోషికం, మసీదుల అభివృద్ధికి లక్షలాది రూపాయల విరాళాలు, చర్చిలో సేవకులైన పాస్టర్లకు క్రిస్మస్ పండుగకు గౌరవించి నూతన వస్త్రాలను బహూకరిస్తారు. చర్చిలకు ఇతోధికంగా విరాళాలు అందించటం ఫౌండేషన్ లో ఒక భాగం చేసుకున్నారు. దేవాలయ ఆలయ నిర్మాణాలు అభివృద్ధికి భూరి విరాళాలు ఆయన అందజేస్తారు. సర్వ మతాల సమ్మిళితంతో తన సేవా నిరతిని చాటుకుంటున్నారు. కోట్లాది రూపాయలతో నిరుపేదలకు అవసరమైన చేయూతను అందజేస్తున్నారు. చలివేంద్రాలు, క్రీడా వికాస కేంద్రాలు, మత గురువులకు గౌరవ పారితోషికాలు, అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం, ఆర్థిక ఆసరా లేని మహిళలకు సహకారం, కుటుంబ సభ్యులను కోల్పోయి అల్లాడుతున్న కుటుంబాలకు ఓదార్పు తో పాటు ఆర్థిక సాయం అందజేస్తారు. ఆర్థిక, ,సామాజిక, రాజకీయ, స్వచ్ఛంద, సాంస్కృతిక కార్యక్రమాలకు అవసరమైన సహకారాన్ని అందజేస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పార్టీ శ్రేణులను ప్రోత్సహించి వారికి అవసరమైన సహకారాన్ని అందజేస్తున్నారు. బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులుగా ఉన్న వేగేశన నరేంద్ర వర్మ క్షేత్ర స్థాయిలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు ప్రణాళికాబద్ధమైన కృషి చేస్తున్నారు. నిరంతరం కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగుతున్నారు. వాటి పరిష్కారానికి ప్రభుత్వం స్పందించే విధంగా తెలుగుదేశం పార్టీ ఆందోళన కార్యక్రమాలను విస్తృత స్థాయిలోచేపట్టారు. భవిష్యత్తులో ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని ఒక బలమైన శక్తిగా ఆవిష్కృతం చేసేందుకు పార్టీ శ్రేణులను నిరంతరం సమాయత్త పరుస్తున్నారు. ఇటు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు మరోపక్క పార్టీని బలమైన శక్తిగా రూపొందించే క్రమంలో ఒక నిర్మాణాత్మకమైన ఆలోచనా విధానంతో నరేంద్ర వర్మ పని చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిండైన ఆశీస్సులతో తన సేవా కార్యక్రమాలను పది కాలాల పాటు పదిలంగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండేవిధంగా ప్రణాళిక రూపొందించుకున్నారు. ప్రతి నిరుపేద ను ఆదుకోవాలన్నదే తన ఏకైక లక్ష్యం అని చెబుతున్నారు నరేంద్రవర్మ.

విదేశీమారకద్రవ్యాన్ని ఆర్జించిపెట్టే ఆక్వా కల్చర్‌లో మరెవరూ నరేంద్ర వర్మ కు సాటిరారు. వందలాది ఎకరాల్లో ఆక్వా సాగు చేసి తీరంలో నీలి విప్లవం సాధనకు రాయల్ మెరైన్‌ఇంపెక్స్ ను స్థాపించారు. ఆధునిక సాంకేతిక తో రొయ్యల సాగులో అధిక ఉత్పత్తులు సాధించడంలో నరేంద్ర వర్మ నెంబర్ వన్ గా నిలిచారు. అందుకు గుర్తింపుగా 2015 లో ఉత్తమ రైతు అవార్డు, 2016 లో బెస్ట్ క్వాలిటీ అవార్డు, 2017లో బెస్ట్ ఆక్వాకల్చర్ సెక్టార్ అవార్డును కేంద్ర వ్యవసాయశాఖ నరేంద్రవర్మకు అందజేసి సముచితంగా గౌరవించింది. నాలుగు సార్లు బాపట్లలో ఓటమిపాలైన తెలుగుదేశం పార్టీ బాపట్ల ఎమ్మెల్యేగా గెలిచి నారా చంద్రబాబు నాయుడుకు బాపట్ల సీటును కానుకగా ఇస్తానని ఇస్తానని నరేంద్ర వర్మ గతంలో ప్రకటించారు. కార్యకర్తల్లో నేనున్నాననే ఒక భరోసా కల్పించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా బాపట్లలో టిడిపి గెలిచి తీరుతుందని నరేంద్రవర్మ చంద్రబాబుకు ఇచ్చిన భరోసాను నిలబెట్టుకున్నారు. బాపట్ల నుండి శాసనసభ్యులుగా భారీ మెజార్టీతో ఘన విజయం సాధించి చరిత్ర సృష్టించారు.

## ఇది ప్రజల చారిత్రాత్మక తీర్పు

**ప్రజా కంఠక పాలనకు స్వస్తి పలికిన ఆంధ్ర ఓటర్లు**

**జిల్లాలో కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు**

**టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ**



ఒంగోలు, మేజర్‌న్యూస్: అసలు జగన్ రాష్ట్రంలో రాక్షస పాలన అంతం చేయడానికి ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పే టిడిపి జనసేన బిజెపి కూటమి విజయానికి సంకేతమని తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కుతో రాష్ట్రంలో వైసిపి పాలనను అంతం చేశారని, ప్రజాకంఠక పాలనకు చరమగీతం పాడారని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ కూటమి అజెండా అని నూకసాని పునరుద్ఘాటించారు. వైసీపీ ప్రభుత్వ అవినీతి వల్లే ఏపీ అభివృద్ధి చెందలేదన్నారు. గత ఐదేళ్లలో ఏపీ అభివృద్ధి కుంటుపడిందన్నారు.

కూటమి విజయంతో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని నూకసాని అన్నారు. వైసిపి దుర్మార్గ పాలల్లో ఇబ్బంది పడిన ప్రతి కుటుంబాన్ని ఆదుకునే విధంగా పరిపాలన ఉంటుందని స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లాలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయాన్ని కృషి చేసిన ప్రతి ఒక్కరికి డాక్టర్ నూకసాని బాలాజీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ మార్పులో ఉద్యోగులదే కీలక పాత్ర: వినుకొండ రాజారావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ మార్పులో ఉద్యోగులదే కీలక పాత్ర అని, ఇది ఉద్యోగుల, ప్రజల ఉమ్మడి విజయం అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు గుంటూరులో స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఉద్యోగుల సంఘాల నాయకులు ప్రభుత్వ కనుసన్నల్లో మెలుగుతూ నాలుగు స్తంభాలాటాడి వారి స్వప్రయోజనాల కోసం ప్రభుత్వానికి భజనలు చేస్తూ, బంట్లుగా మారి ఉద్యోగుల హక్కులను కాల రాశారన్నారు. అయితే అవకాశం కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి కుటుంబ సభ్యులందరూ సత్తా చాటారని, ఇక మిగిలింది ఉద్యోగుల హక్కుల కోసం పోరాడుతున్నామని నమ్మిస్తూ నయవంచకులైన ఆ నలుగురు, నాయకత్వం వహిస్తున్నామన్నారు. ఉద్యోగుల హక్కులను హరించి వేస్తూ వంచనకు గురి చేస్తున్న నాయకుల భరతం పట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఆ నలుగురు ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగుల హక్కుల కోసం మాట్లాడే అర్హత కోల్పోయారని నేడు రుజువైందని,



ఉద్యోగులు హక్కులు కోల్పోవడంలో ప్రభుత్వ పాత్ర ఎంత ఉందో నాయకుల పాత్ర అంతేనని ఇక మిగిలింది ఆ నలుగురి భరతం పట్టడమేనన్నారు.

అయితే ఎంతో పటిష్టంగా ఎన్నికలు నిర్వహించి నందుకు ఎన్నికల కమిషన్ అధికారులకు అభినందనలు అలాగే ప్రజాస్వామ్యంలో ప్రజల ఓటు ద్వారా నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కూటమికి నాయకత్వం వహిస్తున్న నారా చంద్రబాబు నాయుడుకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## ఎస్ఎన్‌పాడు గడ్డపై బీఎన్ విజయకేతనం

**30,385 ఓట్ల మెజార్టీతో ఘన విజయం**

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : సంతనూతలపాడు గడ్డపై కూటమి అభ్యర్థి బీఎన్ విజయ కుమార్ టిడిపి జెండాను పాతారు. 30, 385 ఓట్ల మెజార్టీతో విజయ ఢంకా మోగించారు. ప్రత్యర్థులను చిత్తు చేస్తూ దూసుకెళ్లారు. అత్యధిక మెజార్టీ సాధించి గెలువడంతో బీఎన్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. బీఎన్ ఈ విజయంపై మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండల జయంత్ బాబు అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఒంగోలులోని కౌంటింగ్ కేంద్రం వద్ద బి.ఎన్. విజయ్ కుమార్‌కు మండల ప్రజల తరపున హర్షం వ్యక్తం పరుస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల టి,డి.పి మండల నాయకులకు, అన్ని గ్రామాల టిడిపి శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు గెలుపునకు సహకరించినందుకు జయంత్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు. తదుపరి మండల టిడిపి నాయకులు,



గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు చేశారు.